పత్రికాప్రకటన కాకినాడ, జనవరి 07, 2019.

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి -మాఊరు 6వ విడత కార్యక్రమంలో ప్రజలు పాల్గొని వారి సమస్యలను తెలియజేయాలని, వాటి సత్వర పరిష్కారంనకు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టరు కార్తికేయమిశ్రా తెలిపారు. సోమవారం నాడు కాకినాడ కలెక్టరేట్ కోర్టు హాలు నుండి వివిధ శాఖల జిల్లా అధికారులు జన్మభూమి ప్రత్యేకాధికారులు, తాహసిల్థార్లు, ఎం.పి.డి.ఓలతో కలెక్టరు కార్తికేయమిశ్రా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి 6వ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహిస్తుందని ప్రజలు హాజరై వారి సమస్యలను తెలియజేయాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 9660 ఫిర్యాదులు పెండింగ్ లో వున్నాయని వాటి తక్షణ పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టరు ఆదేశించారు. జన్మభూమిలో వచ్చిన ఫిర్యాదుల ఖచ్చితమైన డేటాను నమోదు చేయాలని ఆయన తెలిపారు. జన్మభూమి ప్రత్యేకాధికారులు పెన్షన్స్ కొరకు వచ్చిన ధరఖాస్తులను ఆన్‌లైన్ లో డేటా నమోదు చేయాలని సూచించారు. పెన్షన్స్, రేషన్ కార్డులకు సంబంధించి వచ్చిన ధరఖాస్తులు వేరిఫికేషన్ పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు. సామర్లకోట, కొత్తపేట, ఏలేశ్వరం, ముమ్మిడివరం, కిర్లంపూడి, కోరుకొండ, కపిలేశ్వరపురం, కె.గంగవరం, కాట్రేనికోన మండలాల్లో ప్రజలు అధిక సంఖ్యలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. జన్మభూమి కార్యక్రమంనకు ప్రజలు హాజరై వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను అందజేయాలని కలెక్టరు తెలిపారు. జన్మభూమి ప్రత్యేకాధికారులు వార్డు అభివృద్ధి ప్రణాళిక, గ్రామ అభివృద్ధి ప్రణాళికలను గ్రామసభల్లో వివరించాలని కలెక్టరు సూచించారు.

ఈ కార్యక్రమంలో జె.సి ఎ.మల్లిఖార్జున, జె.సి-2 సిహెచ్.సత్తిబాబు, కాకినాడ ఆర్.డి.ఓ జి.రాజకుమారి, డిపిఓ జి.ఆనంద్, జెడ్.పి సిఇఓ విద్యాసాగర్, హౌసింగ్ పిడి వీరేశ్వరప్రసాద్, సిపిఓ రత్నంబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్.ఇ సిహెచ్.అప్పారావు, డిఎం అండ్ హెచ్ఓ టిఎస్ఆర్ మూర్తి, వ్యవసాయశాఖ జె.డి కెఎస్‌వి ప్రసాద్ జన్మభూమి-మాఊరు డిస్ట్రిక్ లైజన్ ఆఫీసరు బివివిఎస్.ఎన్.మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)